మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాటారం : ప్రచారం పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

- పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మహదేవపూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పార్టీ నాయకులు అన్నారు. గ్రామాల్లో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. శనివారం మండలంలోని గ్రామాల్లో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేసి పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తలారి గట్టయ్య, గోగుల నాగేందర్, గోగుల మధూకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేశాయి. పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ రామారావు, సర్పంచ్ లింగమూర్తి, మమతా నర్సయ్య, మండల యూత్ అధ్యక్షుడు జే హరీశ్, కొయ్యూర్, చిన్నతూండ్ల గ్రామ అధ్యక్షులు వి శేఖర్, పులిగంటి రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుంటి రమేశ్, బూత్ కన్వీనర్ వై రవి వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ సరిత, చందర్,బీ నరేశ్, సాగర్, శ్రీకాంత్, కిష్టయ్య, వికాస్‌రాజ్, గుంటి బాపు, నాగరాజు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటెయ్యాలి

కాటారం : మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను గడప గడపకూ వెళ్లి వివరించారు. కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని ధన్వాడ, ఆదివారంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎస్సీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీశ్, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్, కుమ్మరి అశోక్, శంకర్, శ్రీలక్ష్మీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. శనివారం మండలంలోని యామన్‌పల్లి, రేగులగూడెం, ములుగుపల్లి గ్రామాల్లో గులాబీ శ్రేణులు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రేగులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాళ్ల శ్రీను బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మండల రాజిరెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, సర్పంచ్ రత్నం బక్కయ్య, ప్రచార కమిటీ కో కన్వీనర్ రాజబాపు, నాయకులు వెంకటేశ్వర్ రావు, జే కిరణ్, శ్యామ్‌లాల్, ఎం రవి, సింగిల్‌విండో డైరెక్టర్లు సమ్మక్క, కంపె రాజయ్య, గ్రామ అధ్యక్షులు ఏ చంద్రయ్య, వీ బాలకృష్ణ, ఆర్బీఎస్ గ్రామ అధ్యక్షుడు జగపతిరావు, వార్డు సభ్యుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మల్హార్ : కొయ్యూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాముత్తారం : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, నవంబర్ 11 : మండలంలోని రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఏపీతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. ఆలయ పురోహితులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయంలో ఉత్సాహంగా ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం సరస్సులో బోటింగ్ చేశారు.

సందర్శించిన ఎన్నికల పరిశీలకుడు, పీఆర్‌టీయూ నాయకులు

శనివారం ఎన్నికల పరిశీలకుడు రాహుల్ పంజాబ్‌రావు గవాడే, నంద్యాల ఎంఈవో గుడిపాటి మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శివనాగజ్యోతి, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, నాగేశ్వర్‌రావు వేర్వేరుగా సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాముఖ్యతను తెలుసుకొని రామప్ప శిల్పకళ అమోఘమన్నారు. దేశంలోనే అద్భుతమైన కట్టడాల్లో రామప్ప ఒకటన్నారు. వారి వెంట లైజన్ ఆఫీసర్ నయీమ్, ఇందిరాదేవి, టూరిజం, దేవాదాయ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రామప్పలో పీఆర్టీయూ నాయకులు

నృత్యంలో ప్రతిభ చాటిన 'ఏకలవ్య' విద్యార్థిని

బయ్యారం, నవంబర్ 11 : జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీల్లో మండల కేంద్రంలోని ఏకలవ్య విద్యార్థిని ప్రతిభ చాటింది. ఈ నెల 9, 10న జిల్లా కేంద్రంలో కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థిని ఎం నిషా శాస్త్రీయ నృత్యంలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ రవి బాబు, వైస్ ప్రిన్స్‌పాల్ గీత, మ్యూజిక్ టీచర్ మనోజ్ అభినందించారు.

లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

మహదేవపూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శుక్రవారం లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి స్వగ్రామం బొమ్మాపూర్‌లో లక్ష్మారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట శైలజ

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కాళేశ్వరంలో శని త్రయోదశి పూజలు

ఆలయానికి రూ.3.50 లక్షల అదాయం

కాళేశ్వరం, నవంబర్11 : కాళేశ్వరం ఆలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ముందుగా భక్తులు గోదావరి తీరంలో స్నానాలు చేసి దీపాలు వదిలారు. కొంత మంది భక్తులు కాల సర్ప పూజలు చేశారు. స్వామికి అభిషేకం, పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. వివిధ పూజలు, లడ్డూల విక్రయం ద్వారా రూ.3.50 లక్షల అదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

గణపురం, నవంబర్ 11 : మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. అలాగే పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు పరామర్శ

మల్హార్, నవంబర్ 11 : మండలంలోని దుబ్బపేట, చిన్నతూండ్ల గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను శనివారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తనయుడు, యువ నాయకుడు శ్రీహర్ష పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నతూండ్లలో అనారోగ్యంతో బాధపడుతున్న నాపంపల్లి రాజయ్య, కోట అర్చితను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చేప్యాల రామారావు, సర్పంచ్, విజయా నాగేశ్వర్‌రావు, ప్రమీలా రాజూ నాయక్, యూత్ మండల అధ్యక్షుడు జాగిరి హరీశ్, నాయకులు అజ్మీరా బాలాజీనాయక్, పులిగంటి రాములు, మిర్యాల దిలీప్‌రావు, బండ రాజు, భూక్యా రవీందర్, ఐలి సతీశ్, ఐలి కిష్టయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇద్దరికి తీవ్రగాయాలు

ములుగురూరల్, నవంబర్ 11 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. ఎస్సై-2 రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీకి చెందిన పోరిక విశ్వేశ్వర్(18) తన ఇద్దరు స్నేహితులు సిద్ధిరాల మనోజ్, కోలెపాక వినయ్ ద్విచక్రవాహనంపై గట్టమ్మ వైపు నుంచి ములుగుకు వస్తున్నారు. సాధన స్కూల్ వద్దకు రాగానే అకస్మాత్తుగా వృద్ధుడు రోడ్డుపైకి రావడంతో అతడిని తప్పించే క్రమంలో ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న విశ్వేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్, వినయ్‌కి తీవ్ర గాయాలు కాగా వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడిన వారికి వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.